GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 332 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 11.06.2025 | పేజీలు : 3


## తిరుమల అగ్నిప్రమాదం

### - వంద మీటర్ల మేర అగ్నికి ఆహుతైన అడవి



**టి మీడియా, జూన్ 10 తిరుమల:** శ్రీవారి పాదాల వద్ద పార్కింగ్ స్థలానికి ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక దుకాణదారుల సమాచారం మేరకు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దాదాపు వంద మీటర్ల మేర అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించాయని అధికారులు తెలిపారు. శ్రీవారి పాదాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. మంటలు వ్యాపించడంపై అటవీశాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇటీవలే తిరుమల శేషాచల అడవుల్లో మంటలు చెలరేగిన సంగతి తెలిసిందే. తుంబురు తీర్థం అటవీ ప్రాంతంలో భారీగా మంటలు వ్యాపించడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.










# నేడు కమిషన్ ముందుకు మాజీ సీఎం కేసీఆర్

- ప్రధానంగా కేసీఆర్‌కు మూడు ప్రశ్నలు
- ప్రాజెక్టు రీ డిజైనింగ్ సంబంధించి తీసుకున్న నిర్ణయాలు

**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్ బ్యూరో:** కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుపై మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులపై 11వ తేదీన హాజరవుతానని కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్ విచారణ తేదీని 11వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఇప్పటివరకు 17 మందిని విచారించిన కమిషన్ తదుపరి కేసీఆర్‌ను విచారణ బుధవారం చేయనుంది. రాజకీయ ప్రముఖులుగా అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఈటెల రాజేందర్ ,హరీష్ రావును ఆర్థిక, టెక్నికల్ అంశాలపై విచారించింది. ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది కాళేశ్వరం కమిషన్. కమిషన్ ఇచ్చిన నోటీసులకు ఇవ్వాల్సిన సమాధానంపై కేసీఆర్ సుదీర్ఘ కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే వారికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరయ్యారు. కమిషన్ చైర్మన్ గా ఉన్న జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటివరకు చేసిన విచారణకు సంబంధించి అనుమానాలను, ప్రశ్నలను కేసీఆర్‌కు సంధించనున్నారు. ఇప్పటివరకు విచారణ ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కాళేశ్వరం అంతా తానే అని చాలాసార్లు కేసీఆర్ చెప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా పదేపదే కాళేశ్వరం ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ అంటూ చెప్పుకొచ్చింది. ప్రధానంగా కేసీఆర్‌కు మూడు ప్రశ్నలు వేయనుంది కమిషన్. 1. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. అప్పుడు సీఎంగా మీకు ప్రాథమికంగా వచ్చిన సమాచారం ఏంటి?2. బ్యారేజీ కుంగిపోయిందన్న విషయం తెలియగానే అప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి?3. బ్యారేజీ కుంగుబాటు తర్వాత ఎందుకని అక్కడికి ఎవరిని వెళ్లనివ్వకుండా రహస్యంగా ఉంచారు?4. ఈ ప్రశ్నలతో పాటు కాళేశ్వరంలో ప్రాజెక్టు రీ డిజైనింగ్ సంబంధించి తీసుకున్న నిర్ణయాలు ఏంటి?5. అప్పటి కేబినెట్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిస్తున్నట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేదా? ఉంటే దానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా?ఇలా కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక ప్రశ్నలు అడగనున్నారు కమిషన్ చీఫ్ పీసీ ఘోష్.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూనే.. దీన్ని బల ప్రదర్శనకు వేదికగా వాడుకుంటుంది. బుధవారం ఉదయం 9 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయలుదేరి 11 గంటలకి బీఆర్కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడికి రానున్నారు. వేలాది మందితో బీఆర్కే భవన్ చుట్టుపక్కల ప్రాంతం నిండిపోయేలా ప్లాన్ చేసింది గులాబీ పార్టీ. జన సమీకరణతో పాటు కేసీఆర్ వెంట కమిషన్ కార్యాలయంలోకి కేటీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే పోలీసులు హరీష్ రావు విచారణ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ ముందున్న రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ విచారణ సందర్భంగా జీహెచ్ఎంసీ నుంచి సచివాలయం రోడ్డు వరకు పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇదిలావుంటే, ఇప్పటికే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ 200మందికి పైగా విచారించి ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలలో కొనసాగిన మాజీ సీఎస్. సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు పిలిచింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది. ఇక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణతో కాళేశ్వరం కమిషన్ విచారణ తుది అంకం పూర్తి కానుంది. మొత్తంగా కాళేశ్వరం విచారణ ఎపిసోడ్‌లో బుధవారం కేసీఆర్ ఎంక్వయిరీ బిగ్ డే గా మారనుంది.

# రియల్ ఎస్టేట్ పుంజుకోవాలంటే

## సీఎం కి తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ లేఖ

### పట్టణ అభివృద్ధి, మాస్టర్‌ప్లాన్‌పై పలు సూచనలు

**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్ బ్యూరో:** స్థిరాస్తి రంగంలో వృద్ధి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి తక్షణం విధానపరమైన జోక్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ (టీడీఏ) లేఖ రాసింది.

**పలు సూచనలు :** రాష్ట్రంలోని 4 ప్రధాన స్థిరాస్తి సంఘాల్లో ఒకటైన టీడీఏ ఎప్పటికప్పుడు రియల్ ఎస్టేట్ సమస్యలపై స్పందిస్తూ మాస్టర్ ప్లాన్, పట్టణ అభివృద్ధిపై హెచ్ఎండీఏ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ)కు క్రమం తప్పకుండా సలహాలు, సూచనలు అందజేస్తోంది. రియల్ రంగంలో ప్రస్తుతం నెలకొన్న మందకొడి క్రయ విక్రయాల నేపథ్యంలో మార్కెట్ పరిస్థితులను మెరుగుపర్చడానికి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తూ, విధానపరమైన జోక్యం అవసరమని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో టీడీఏ అభ్యర్థించింది. హైదరాబాద్ స్థిరాస్తి రంగం దేశంలోని వివిధ సిటీలోతో పోలిస్తే విశ్వసనీయమైనదిగా గుర్తింపు పొందింది. మెరుగైన రోడ్ల అనుసంధానం కల్గిన ప్రాంతాల్లో చదరపు అడుగు ధర రూ. 5,000 నుంచి రూ. 15,000 వరకు ఉంది. మధ్యతరగతి వర్గాల నుంచి సంపన్నుల వరకు అందరికీ అందుబాటు ధరల స్థాయిలో హైదరాబాద్ ఉండటం గమనార్హం.

**హైదరాబాద్ వైపు ఆసక్తి :** ప్రపంచంలోని చాలా ప్రధాన అగ్రశ్రేణి కంపెనీలకు హైదరాబాద్ నగరంలో ఆఫీస్‌లు ఉండటం, మరిన్ని సంస్థలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు ముందుకు వస్తుండటంతో వాణిజ్య నిర్మాణాలకు బాగా ప్రసిద్ధి చెందింది.




అద్దెలు సైతం ఇతర సిటీలతో పోలిస్తే తక్కువ కావడంతో చాలా సంస్థలు హైదరాబాద్ వైపు ఆసక్తి చూస్తున్నాయి.

**మౌలిక సదుపాయాలు :** సుస్థిరమైన పట్టణ ప్రణాళిక అంటే పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మౌలిక వసతులను అభివృద్ధి చేయడం. జనసాంద్రత పెరగని విధంగా మన ప్రణాళికలు ఉండాలి. ఎక్కువ జనసాంద్రత ఫలితంగా దిల్లీ, బెంగళూరు నగరాల్లో అక్కడి నివాసితులు కఠినమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఐటీ ఆఫీస్?లు నగరానికికి నాలుగు వైపుల ఉంటే నివాసితులకు మౌలిక సదుపాయాలు సమాన స్థాయిలో అందుతాయి.

**హైడ్రా చాలా ముఖ్యం :** హైదరాబాద్ సిటీ క్రమ పద్ధతిలో అభివృద్ధికి , ఆక్రమణల కట్టడికి హైడ్రా వంటి సంస్థ అవసరం. ఎక్కువ వర్షపాతాలతో కాలనీల్లో వరదలను నివారించడానికి మన నీటి వనరులు, వరద కాలువల గరిష్ఠ సామర్థ్యాన్ని పునరుద్ధ రించడం అత్యంత ఆవశ్యకం. **వాయు కాలుష్యాన్ని పరిష్కరించాలి :** మన దేశంలోనే హైదరాబాద్ నగరం మొదటి స్థానంలో ఉండేందుకు వాయు కాలుష్యాన్ని తగ్గించాలి. వాహన కాలుష్యాన్ని పరిష్కరించాలి.రాబోయే యాభై ఏళ్లకు తగ్గట్టుగా ప్రణాళిక : హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల సబర్బన్ ప్రాంత జనాభా ఏడాదికి 3 లక్షల వరకు పెరుగుతోంది. తాగు, పారిశ్రామిక నీటి అవసరాల్ని నైపుణ్యం ఉన్న ఏజెన్సీలతో అధ్యయనం చేయించాలి.గ్రోత్ కారిడార్ రోడ్లు చేపట్టాలి : ప్రవాస భారతీయులు దేశాన్ని ఒకటిగా చూస్తున్నారని, భవిష్యత్తులో నెంబరు వన్ సిటీగా ఎదగడానికి అవకాశం ఉన్న నగరాల వైపు వారు దృష్టి పెడుతున్నారని తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీరావు అన్నారు. హైదరాబాద్‌కు ఆ అవకాశం ఉందని, అందుబాటులో 2 నదులతో కావాల్సినంత నీరు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, ఫ్యూచర్ సిటీ వంటి సానుకూలతలు ఉన్నాయని పేర్కొన్నారు.బ్రాండ్ నెంబర్‌వన్‌గా ప్రమోట్ చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధికి, అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణానికి దోహదం చేసే గ్రోత్ కారిడార్ రోడ్లను నిర్మించాలని, 158 కి.మీ. ఓఆర్ఆర్ చుట్టూ అటుఇటు రహదారుల నిర్మాణమంటే చాలా నిధులు కావాలని తెలిపారు. ప్రభుత్వం వెచ్చించే పరిస్థితి లేదు కాబట్టి ఫైనాన్స్ సంస్థల తోడ్పాటుతో నిర్మించి ఆ మొతాన్ని బిల్డర్ల నుంచి వసూలు చేసుకునే విధానాన్ని ప్రభుత్వం పరిశీలించవచ్చని అన్నారు.


# ఏడాదంతా సాగు పచ్చగా ఉండాలి

## 3 పంటల విధానం తేవాలి: సీఎం చంద్రబాబు

**టి మీడియా, జూన్ 10, అమరావతి బ్యూరో:** 365 రోజుల్లో 3 పంటలు పండించేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తుపాను ముప్పు తప్పేలా ముందుగానే సాగునీరు అందించాలని ఖరీఫ్ పంట ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని సూచించారు. నరేగా నిధులతో వరిపొలాల గట్లు వెడల్పు, అంతరపంటలతో అధిక లాభాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు వ్యవసాయ శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఏడాది పొడవునా సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని సూచించారు.

### సన్నరకాలను పండిచేలా ప్రోత్సహం

వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని సీఎం చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని దీనివల్ల భూసారం దెబ్బతింటోందని అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని సీఎం చెప్పారు. వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. వరి రైతుకు ఆదాయం మరింత పెరిగేలా అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలన్నారు. వరిపంట మధ్యలో లేదా, పంట చుట్టూ ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగును కూడా ప్రయత్నించాలన్నారు. కోకో, మామిడి కొనుగోళ్ల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.



**పంటకాలాన్ని :** అక్టోబర్‌లో వచ్చే తుపాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాలకు నష్టం కలిగించాయన్న చంద్రబాబు ఖరీఫ్ పంటలను తుపాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలన్నారు. ఈ మేరకు పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో భూములకు కాలువల ద్వారా ఇప్పటికే నీరు విడుదల చేశామని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జూలై మొదటి వారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, కందులు, వేరుశనగ, ప్రత్తిసాగు చేస్తుండగా వేరుశనగ, ప్రత్తి సాగు తగ్గుతూ వస్తోందని, కందుల సాగు మాత్రం పెరిగిందని, వరి సాగు స్థిరంగా కొనసాగుతోందని అధికారులు చెప్పారు. మరోవైపు వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా కొత్తగా 3 సేవలు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు.

**పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలి :** ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడేందుకు కృషి చేయాలని సీఎం కోరారు. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలని ఎరువులు, పురుగుమందుల వినియోగంపై తాజా సమాచారం ఉండాలన్నారు. రాష్ట్రంలో గత ఏడాది పంటకాలంలో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా ఈ ఏడాది దానిని 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించేలా చూడాలని సూచించారు. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలని కోరారు. ఈ సీజన్‌లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

# జులై మొదటి వారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

## ఆగస్టు 14 నుంచి తరగతులు

**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్ బ్యూరో :** జులై మొదటి వారంలో ఇంజినీరింగ్? కౌన్సెలింగ్ ఉంటుందని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందని అన్నారు. అలాగే ఆగస్టు 14 నుంచి ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదన్నారు. బీ కేటగిరీ సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నామని, కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. నాలుగు విద్యాసంస్థలు అనుమతి లేకుండా నడుపుతున్నారని, ఈ అనధికార విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరుతున్నారని పేర్కొన్నారు. ఆ నాలుగు విద్యాసంస్థలకు లీగల్

మిగతా 3లో..

# వరుణుడా కరుణించుమా

- ఆకాశం వైపు రైతుల ఎదురుచూపు
- ఖరీఫ్ పనులపై రైతుల్లో సందిగ్ధం

**టి మీడియా, జూన్ 10, అమరావతి బ్యూరో :** మే నెల చివరిలో నైరుతి రుతుపవనాలు ఊరించి ఊరించి అన్నదాతలను ఉసూరుమనిపించి వెళ్లిపోయింది. తొలకరి వెనక్కి చూస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. దోబూచులాడుతున్న వానాకాలం సీజన్? వారిని కలవరపెడుతోంది. వేసవి వేడిమి ఉక్కబోత ఇంకా తగ్గనేలేదు. మే నెల చివరిలో ఎండ ప్రభావం కొంత తగ్గడంతో పలువురు కర్షకులు ఖరీఫ్ వ్యవసాయ పనులపై దృష్టి సారించారు. మళ్లీ ఉష్ణోగ్రతలు పెరగడంతో విత్తనాలు చల్లేందుకు ఆలోచనలో పడ్డారు. వరుణదేవుడు కరుణ చూపాలంటూ ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.అధికారులు ప్రకటించిన విధంగా తూర్పు గోదావరి జిల్లాలో కాలువలకు జూన్ 1నే సాగునీరు విడుదల చేసినా పశ్చిమ డెల్టా కాలువలకు ఇంకా పూర్తిస్థాయిలో విడుదల చేయడం లేదు. నిడదవోలులో ఆర్వోబి నిర్మాణ పనుల దృష్ట్యా ఈనెల 10న సాగునీటిని విడుదల చేస్తారనే ప్రచారం ఉంది. ఈ ఏడాది కాలువల్లో నిర్వహణ పనులు చేపట్టారు. ఈ దశలో నీరు విడుదల చేసిన అనంతరం నారుమళ్లు పనులు ప్రారంభమైనా జులై నెలలోగాని నాట్లు ప్రారంభమయ్యే అవకాశం లేదు.సాధారణంగా ఏటా డెల్టాలోనే ముందుగా నారుమళ్ల పనులు ప్రారంభమవుతాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా మెట్ట ప్రాంతంలోని బోర్ల కింద నారుమళ్ల తయారీలో అన్నదాతలు నిమగ్నమవుతున్నారు. దీనిలో భాగంగా 5000ల ఎకరాల్లో నారుమళ్లు వేయాల్సి ఉంది. ఇప్పుడిప్పుడే మెట్ట మండలాలతోపాటు, డెల్టాలోని పలు ప్రాంతాల్లో బోర్ల కింద నారుమళ్లు వేస్తున్నారు. నిడదవోలు మండలం ఉనకరమిల్లి, సూరాపురం, తాడిమళ్ల, కాటకోటేశ్వరం, తిమ్మరాజు పాలెం తదితర గ్రామాలతో పాటు, డెల్టాలోని పురుషోత్తపల్లి, సమిశ్రగూడెం, గోపవరం, డి.ముప్పవరం గ్రామాల్లో కూడా నారుమళ్లు వేసే పనిలో కర్షకులు ఉన్నారు.1.80 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరిసాగు : తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 1.80 లక్షల ఎకరాల్లో అన్నదాతలు వరిపంటను సాగు చేయనున్నారు. ఎక్కువగా ఎంటీయూ 7029 (స్వర్ణ) రకాన్ని సాగు చేస్తారు. ఏంటీయూ 1061, పీఎల్ఏ 1100, సంపద స్వర్ణ, ఎంటీయూ 1318, ఏంటీయూ 1064 వంటి రకం విత్తనాలు సైతం అందుబాటులో ఉంచుతున్నారు.



# ప్రయివేటులో పుస్తకాల దందా

- యూనిఫాం, బెల్టుల పేరుతోనూ దోపిడీ
- పాఠశాలలోనే కొనాలంటూ నిబంధన

**టీ మీడియా, జూన్ 10,కర్నూలు ప్రతినిధి :**

తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షఉ, టీ షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. కర్నూలు జిల్లాలో 745 ప్రయివేటు పాఠశాలలు, నంద్యాల జిల్లాలో 559 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షఉ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి, దీంతో తప్పక అడిగిన డబ్బులు చెల్లించి షాపుల్లో మాదిరిగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని కొనుగోలు చేస్తున్నారు మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై ఎస్ఎఫ్ఐ ప్రశ్నించినప్పుడు మాత్రమే నామమాత్రంగా అధికారులు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారు. అంతేతప్ప దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు.



## ప్రతి కార్యకర్తకు ఉన్నత పదవులు

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

టీపీసీసీ నూతన ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను సన్మానించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య కు ఇటీవల ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ కమిటీలను ప్రకటించారు అందులో భాగంగా నందిమల్ల యాదయ్యకు కాంగ్రెస్ పార్టీ టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని యాదయ్య ముదిరాజ్ కు సూచించారు. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, శ్రీరంగాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు నందిమల్ల రాము, అబ్దుల్లా, సహదేవుడు, బాలరాజ్ , భాస్కర్, ద్వార పోగు విజయ్ , ఎల్ల స్వామి, విజయ్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఆలయానికి మంచినీటి వాహనం

- బహుకరించిన పొనుగోటీ శ్రీనివాస్ రావు

**టీ మీడియా జూన్ 10:ధర్మపురి**

శ్రీలక్ష్మీ నర్సింహా స్వామి ఆలయానికి భక్తుల తాగునీటి సౌకర్యార్థంకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొనుగోటి శ్రీనివాసరావు తండ్రి అయిన స్వర్గీయ హనుమంతరావు జ్ఞాపకార్థం లక్ష్మి నర్సింహా స్వామి ఆలయానికి వస్తున్న భక్తులకు త్రాగు నీటి సమస్య ఉండకూడదనే భావనతో నీటి ట్యాంకర్ ను ఆలయ కమిటి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కుల రవీందర్,మాజీ రా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, రావు సుగ్రీవరావు,జైన ఫ్యాక్స్ చైర్మన్ నరేష్,ధర్మపురి ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు కూరగాయల సంతోష్,ఆలయ పండితులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను అడిగి తెలుసుకున్న వెంకటేష్

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణంలోని 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న 21 వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్,వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ, గంధం మహేష్, ఈరపోగు అంజి, బాలమ్మ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

- హాజరు కానున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్

**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**

పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమానికి సంబంధించిబుధవారం వనపర్తి మున్సిపాలిటీ వనపర్తి మండలం గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఉదయం 10:30 వనపర్తి మున్సిపాలిటీ మరియు వనపర్తి మండలం లబ్ధిదారులకు వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుంది.మధ్యాహ్నం 2 గంటలకు గోపాల్పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాల్పేట మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టలను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రేవల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రేవల్లి మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టలను పంపిణీ చేస్తారు.సాయంత్రం 4 గంటలకు ఏదుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏదుల మండల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేయనున్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు గారు, గృహ నిర్మాణశాఖ జిల్లా అధికారులు పాల్గొననున్నారు.కావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు గోవర్ధన్ సాగర్ ,పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల ఎసి, ఎస్టి, బీసీ, మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, రైతు సంఘం నాయకులు, ఎన్ఎస్యుఐ సంఘం నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఘన స్వాగతం

**టీ మీడియా, జూన్ 10, ఎండపల్లి:**

నూతన మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటి సారి ధర్మపురి నియోజకవర్గానికి వస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు గజమాలలతో టపాకాయలతొ ఘనంగా స్వాగతం పలికారు. ధర్మారం మండలంలోని పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి బయలు దేరిధర్మారంలొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడ నుండి పార్టీ కార్యకర్తల ప్రజల పిలుపు మేరకు రాజారాం పల్లి ఎండపల్లి కి వచ్చారు.తదానంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.ధర్మపురి నియోజకవర్గం ప్రజలు నా మీద ప్రేమ ఉండడం వల్ల నేను ఈ స్థాయి వరకు ఎదగానని నియోజకవర్గం ప్రజలకు ఋణపడి వున్నానని ప్రజలకు సేవ చేయడానికి మరింత అవకాశం ఈ రూపంలో వచ్చిందని ఎల్లవేళలా మీ సేవలో ఉంటానని అన్నారు.ఈ రోడ్డు షోలో ఎలాంటి అవంచనియమైన సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది డిఎస్పీ రఘుచందర్,ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి,వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్, సిబ్బంది గట్టి భద్రత కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ పోనుగొటి శ్రీనివాసరావు,వివిధ మండలాల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నిశాంతి రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి డైరెక్టర్లు, నాయకులు మహ్మద్ బసిర్,సోగాల తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా సంవత్సరం షెడ్యూల్ విడుదల

**ఐదు నిమిషాలు ధ్యానం, అరగంట కథలు**

**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్ బ్యూరో :**

ప్రతిరోజూ ప్రార్థన సమయంలో లేదా అది పూర్తయ్యాక తరగతి గదిలో ఐదు నిమిషాలపాటు విద్యార్థులకు యోగా లేదా ధ్యానం నిర్వహించాలి అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అరగంటపాటు పిల్లలతో కథలు లేదా పత్రికలు చదివించాలని చెప్పింది. 2025-26 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను సోమవారం విడుదల చేసింది. ప్రతి నెలా మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తారు. ఈసారి మొత్తం 230 రోజులపాటు తరగతులు జరుగుతాయి. పదో తరగతి సిలబస్‌ను జనవరి 10 నాటికి, మిగిలిన తరగతులకు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని పేర్కొంది. గత ఏడాది మాదిరిగానే ఈసంవత్సరం కూడా వచ్చే ఏప్రిల్ 23వ తేదీ చివరి పనిదినంగా నిర్ణయించింది.



**60 రోజులపాటు విద్యాప్రవేశ్**

పదో తరగతిలో ఇంటర్నల్? మార్కులు ఉండవని ప్రభుత్వం గత ఏడాదే ప్రకటించింది. దాంతో ఫార్మేటివ్ అసెస్‌మెంట్(ఎఫ్ఏ) పరీక్షలను నాలుగు నుంచి రెండుకు తగ్గించాలన్న డిమాండ్ ఉపాధ్యాయ సంఘాల నుంచి వచ్చింది. అయితే వాటిని యథాతథంగా కొనసాగించాలని సర్కారు నిర్ణయించింది. నిరంతర సమగ్ర మూల్యాంకనం(సీసీఈ) విధానం కూడా అమల్లో ఉంటుంది. గతంలో మాదిరిగానే పదో తరగతి విద్యార్థులకు కూడా ప్రాజెక్టులు ఉంటాయి. కాకపోతే వాటి మార్కులను పరిగణనలోకి తీసుకోరు. జూన్? 12 నుంచి ఆగస్టు 28 వరకు 60 రోజులపాటు విద్యాప్రవేశ్‌ను అమలు చేస్తారు. అంటే పాఠశాలకు సిద్ధమయ్యేలా ప్రాథమికాంశాలు నేర్పుతారు. రెండో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 12 నుంచి 30 వరకు బ్రిడ్జి కోర్సు అమలు చేస్తారు.

## ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం

**టీ మీడియా, జూన్ 10 ,అమరచింత :**

వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో నూతన ఎంపిడిఓ కార్యాలయం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎంపిడిఓ చెన్నమ్మ ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ , ఎంపీవో,నర్సింలు , అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం ,మాజీ ఎంపీటీసీ లు మహంకాళి విష్ణు , తిరుమల్లేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్ ,%ూ ఖ% వెంకటేశ్వర్ రెడ్డి , తౌఫిక్ ,దేవరకొండ మోహన్,భగవంతు రెడ్డి ,గోవింద్ ,వెంకటస్వామి,రాకేష్ గౌడ్ , సొమ్ల నాయక్, కృష్ణా నాయక్ ,ప్రభుదాస్,శివ వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి ,ఆంజనేయుల కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు

**టీ మీడియా, జూన్ 10, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ లో మంగళవారం రోజు తమిళ్ బస్తీ కు చెందిన కాశీ మని, రాజేందర్, కృష్ణ, శాంతి, సెల్వి, సుగుణ, నాగేంద్ర, రోజా, మేరీ, గోవిందస్వామి, రవి, నాగలక్ష్మి, నాగమణి, మూర్తి, మౌనిక, శ్రీను, మనీ, శాంతమ్మ, బాలు చారి, ఎమ్ శివకుమార్, ఇంద్రమ్మ, సజ్జమ్మ, కాలప్ప , శివకుమార్, శ్రీను, సురేష్, విజయ మరియు 100 మంది వివిధ పార్టీల నాయకులు డి. శ్యామ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

**టీ మీడియా, జూన్ 10,అమరావతి :**

రాజధాని అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యల కేసులో కొమ్మినేని శ్రీనివాసరావుకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఈనెల 24 వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తున్నట్లు మంగళగిరి కోర్టు తెలిపింది. శ్రీనివాసరావును గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇదే కేసులో మరో నిందితుడు కృష్ణంరాజు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు. కొమ్మినేనిని సోమవారం హైదరాబాద్‌లో తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుంచి విజయవాడ మీదుగా గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. మంగళవారం ముందుగా గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు కొమ్మినేనిని కోర్టుకు తీసుకువచ్చారు. ప్రభుత్వం, నిందితుడి తరఫు న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ నెల 24 వరకు ఆయనకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.



## అమెరికా ఆర్మీలో ప్రమోషన్ పొందిన ఆత్మకూరు వాసి

**టీ మీడియా, జూన్ 10 ,ఆత్మకూరు :**

భారతీయులు ఏ దేశంలో ఉంటే ఆ దేశ రక్షణకు కట్టుబడి ఉంటాడు అది భారతీయ సనాతన ధర్మం నేర్పిన నీతి, దేశభక్తి. వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఇల్లం చర్ల గ్రామానికి చెందిన వందనమ్మ చంద్రశేఖర్ రెడ్డిల కుమారుడు కృష్ణారెడ్డి. గత కొన్ని సంవత్సరాలుగా అమెరికా రక్షణ శాఖలో ఉద్యోగం చేస్తూ ఉన్నాడు. నిన్ననే అతనికి అమెరికా రక్షణ శాఖ పదోన్నతి కల్పించింది. అమెరికా రక్షణ శాఖలో పదోన్నతి అంటే మామూలు మాటలు కాదని గ్రామస్తులు అన్నారు. ఖండాంతరాలు దాటి అమెరికా రక్షణ శాఖలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న అతని తెగువ తెలివితేటలు ధైర్యం సేవలు చూసి అమెరికా రక్షణ శాఖలో పదోన్నతి పొందిన కృష్ణారెడ్డి. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మిత్రులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు అతని మిత్రులు అందరూ అతనిని అభినందించారు.



## మంత్రులను కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి

**టీ మీడియా, జూన్ 10 ,ఆత్మకూర్ :**

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నేడు హైద్రాబాద్ మంత్రుల అధికార నివాసంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పెద్దలు గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు, దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ను మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసిన మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి.



## స్పందించిన అధికారులకు ధన్యవాదములు

**టీ మీడియా జూన్ 10మంథని:**

బోయిన్ పేట్ 6వార్డ్ కి వెళ్ళే ముఖ్యమైన రహదారికి సంబంధించిన రోడ్డును ధ్వంసం అయ్యిందని సమస్య ను మీ పోతరవేని. క్రాంతి కుమార్. బోయిని పేట సమస్య. మాట్లాడి ఆ సమస్యను టీ మీడియా లో ప్రచురిచడం జరిగింది. వెటనే స్పందించి రోడ్డు వేసిన గౌరవనీయులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని ఎమ్ఆర్ఓకుమార స్వామి పంచాయితీరాజ్ %ూ%అనిరుధ్ ,మంథని మున్సిపల్ కమీషనర్ మనోహర్ రెడ్డి ముఖ్యంగా ఈ యొక్క మా బోయిన్ పెట్ సమస్యను అధికారుల దృష్టి కి తీసుకువెళ్ళిన ప్రతి ఒక్క మీడియా ప్రతినిధులకు మా బోయిన్ పేట్ ప్రజానీకం హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.





## పైప్ లైన్ మరమత్తులు చేయాలి

**టీ మీడియా,జూన్10,గోదావరిఖని :**

మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నాలుగు రోజుల అవుతున్న రామగుండం బల్దియా మొద్దు నిద్ర.రామగుండం పట్టణంలోని మెయిన్ రోడ్డు 22 డివిజన్ మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి వృధాగా పోతు,ప్రక్కన ఉన్న మురికి నాల నిండితూ ప్రక్కన ఉన్న ఎస్బిఐ బ్యాంకు వచ్చే ప్రజలకు చాలా ఇబ్బందిగా మారింది.వెంటనే రామగుండం బల్దియా, మరమత్తులు చేయాలని సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ గూడూరు లవన్ కుమార్,కోరారు.



## ఎన్టిపిసి రిటైర్డ్ ఎంప్లాయ్

- వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

**టీ మీడియా,జూన్ 10, గోదావరిఖని :**

ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంతీయ పిఎఫ్ కమిషనర్ మహమ్మద్ ఫసియూద్దీన్ ని కరీంనగర్ వారి కార్యాలయంలో కలసి, పెన్షన్ విషయాలు చర్చించడం జరిగింది.ఎన్టిపిసి సంస్థలో పనిచేసి నిజ వేతన ఆధారిత పెన్షన్ కొరకు డిమాండ్ లెటర్స్ వచ్చిన వారి పాత బకాయలు డబ్బులు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మార్చి,ఏప్రిల్ 2025 లో 230 పైగా ఉద్యోగుల కరీంనగర్ పి.ఎఫ్ ఆఫీసుకు పంపించిన విషయాన్ని వారి దృష్టికి తీసుకు రావడం జరిగింది.రామగుండం ఎన్ టి పి సి దాదాపు 55 రిటైర్డ్ ఎంప్లాయిస్ కి రివైజ్డ్ ప్రాధాన్య ప్రొవైడర్ సంస్థ ఈ నెల లోపల జారీచేయబడతాయి అని, జూలై మాసాంలో మరో 100 మందికి రివైజ్డ్ ప్రాధాన్య ప్రొవైడర్ సంస్థ జారీ చేయబడతాయి అని కమిషనర్ తెలిపారు.కరీంనగర్ ఏపి ఎఫ్సి వెంకటేశ్వర్లు ను కూడా కలవడం జరిగింది.ఇప్పటి వరకు దాదాపు10 రివైజ్డ్ ప్రాధాన్య ప్రొవైడర్ సంస్థ ఇచ్చినందుకు పిఎఫ్ ఉద్యోగులను,అధికారులను ఎన్టిపిసి రిటైర్డ్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా)తరపున అభినందించడం జరిగింది.ఈ సమావేశం లో ఆకుల రాంకిషన్,అధ్యక్షులు,మంగళంపల్లి రాంనారాయణ, ఉపాధ్యక్షులు,చెప్యాల శ్రీపతి రావు,సంయుక్త కార్యదర్శి జానకిరాం పాల్గొనడం జరిగింది.



## అమ్మ మాట.. అంగన్వాడి బాట

**టీ మీడియా, జూన్ 10, చిన్నంబావి:?**

ఎబ్బేరు ప్రాజెక్టు చిన్నంబావి మండలంలోనీ కొప్పునూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లను మరింత బలోపేతం చేయాలని గ్రామంలోని గడపగడప తిరిగి ర్యాలీ నిర్వహించి మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడి సెంటర్లో పేర్లు నమోదు చేయించాలని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, యూత్ మెంబెర్స్ , తదితరులు పాల్గొన్నారు.



# ధరలో వ్యత్యాసం, తూకాల్లో మాయాజాలం

- **రాజన్న క్షేత్రంలో మాయ**



**టి మీడియా, జూన్ 10, వేములవాడ :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. కొందరు స్వామివారికి బెల్లం (బంగారం) సమర్పించుకొని మొక్కులు చెల్లిస్తే, మరికొందరు తులాభారం వేసి బెల్లాన్ని స్వామివారికి సమర్పించి భక్తులకు పంచి పెడుతుంటారు. ఇదే ఇక్కడి బెల్లం వ్యాపారులకు వరంగా మారింది. ధరలో వ్యత్యాసంతో పాటు తూకాల్లో మాయాజాలం ప్రదర్శిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.
రాజన్న క్షేత్రానికి ఇటీవల ఓ కుటుంబం వచ్చి స్వామివారిని దర్శించుకుంది. స్వామివారికి బెల్లం సమర్పించేందుకు ఓ బెల్లం దుకాణంలో 64 కిలోల బెల్లం కిలో రూ.50ల చొప్పున కొనుగోలు చేశారు. రూ.3,200లను చెల్లించారు. ఆ కుటుంబం బెల్లాన్ని పంచిపెట్టకుండా స్వగ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ వారికి అనుమానం వచ్చి తూకం వేయించగా, 40 కిలోలు మాత్రమే రావడంతో వారు అవాక్కయ్యారు.

**భక్తుల నిలువు దోపిడీ**

రాజన్న లయ, పరిసరాల్లో దాదాపు 15కు పైగా బెల్లం విక్రయ దుకాణాలున్నాయి. వీరంతా బహిరంగంగానే బెల్లం ముద్దలను పెట్టి విక్రయిస్తుంటారు. భక్తులు కొనే బెల్లంలో ఎర్ర, తెల్ల, తట్టు బెల్లం అనే మూడు రకాలు ఉంటాయి. ఇక్కడికి మహారాష్ట్రలోని లాతూర్ తదితర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతోంది. కేజీ బెల్లం రూ.50-60 వరకు పలుకుతుంది. భక్తులకు వివిధ రకాల బెల్లం పేర్లు చెప్పి ధరలో వ్యత్యాసం చూపిస్తూ విక్రయిస్తుంటారు. ఒకవేళ వ్యాపారులు చెప్పిన ధరను కాదని తక్కువకు ఇవ్వాలని భక్తులు అడిగితే తూకాల్లో భారీగా మోసం చేస్తున్నారు. తూకం వేసే ఎలక్ట్రానిక్ మిషన్ల అడుగు భాగంలో ఇనుపరాడ్ అమర్చి బెల్లం తూకాల్లో మోసాలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి మోసాలు జరగకుండా చూడాల్సిన తూనికలు, కొలతల శాఖ అధికారులు, అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దీంతో బెల్లం వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తూ భక్తులను నిలువునా ముంచుతూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**భారీగా విక్రయాలు**

ఆలయానికి భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతుండటంతో అదే స్థాయిలో స్వామివారికి బెల్లం మొక్కులు, బెల్లం తులాభారం సమర్పించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఇక్కడ ఉన్న బెల్లం దుకాణాల్లో ఏడాదికి ఒక్కో షాపులో దాదాపు 15-20 టన్నులకు పైగా బెల్లం విక్రయాలు జరుగుతుంటాయి. ఎలక్ట్రానిక్ తూకం మిషన్లలో మాయాజాలం ప్రదర్శిస్తూ తక్కువ బెల్లం అంటగట్టి భక్తులను మోసం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి...

- **జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**



**టీ మీడియా,జూన్ 10,పెద్దపల్లి :**
పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి తెలిపారు.మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి,పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో ఉపాధ్యాయులు,పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు గురించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వ పాఠశాలలో కట్టుదిట్టంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్లు,కారిడార్ మెట్లు,ఆట స్థలాలు,అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు,కార్యాలయ ప్రాంతాలు,నీటి ట్యాంకులు,వాషింగ్ స్టేషన్లను ఎలా శుభ్రపరుచుకోవాలో అనే అంశం మీద ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయునికి, 2 పారిశుధ్య సిబ్బందికి శిక్షణ అందించామని అన్నారు.జూన్ 11 నాడు ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,పారిశుధ్య కార్మికుల సిబ్బందికి మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు.పాఠశాలలోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు తరచుగా కడుక్కోవడం,మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పట్ల అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి టి.సురేందర్, రిసోర్స్ పర్సన్ దయాకర్, సమన్వయకర్త అజీమ్ దబీర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలను పరిశీలించిన కమిషనర్



**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో ::**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 31వ వార్డు బసవన్న గడ్డలో పెద్ద కాలువలో పేరుకుపోయిన మట్టిని మంగళవారం తీయడం జరిగింది. ఇట్టి పని మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. 100 రోజులో ప్రణాళిక భాగంగా ఈ పని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి రాధాకృష్ణ, వార్డ్ ఆఫీసర్, శానిటేషన్ జవాన్ పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కలిగివుండాలి
## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**టీ మీడియా,జూన్ 10,గోదావరిఖని :**
ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కల్గి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.మంగళవారం ఎన్టిపిసి కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇన్సురెన్స్ మేళా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ... ప్రమాదాలలో పారిశుధ్య కార్మికులు, రాక్ ఫిల్లర్లు, హెల్త్ వర్కర్ మరణిస్తే వారి కుటుంబానికి కొంత పరిహారం అందేల ప్రతి కార్మికుడికి తప్పనిసరిగా బీమా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ పద్ధతులలో పనిచేస్తున్న వివిధ పారిశుధ్య కార్మికులు,హెల్త్ వర్కర్, రాక్ ఫిలర్ల కు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల పై అవగాహన కల్పించి,వారి నుంచి బీమా సౌకర్యం కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్,డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకట స్వామి,రీజినల్ మేనేజర్ రవీందర్ సింగ్, రామకృష్ణ,ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్,మున్సిపల్ కార్యాలయ సూపరిండెంట్ పి.శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ మర్రి శంకర స్వామి,సాయి శానిటర్ ఇన్స్పెక్టర్లు ఎల్.కుమారస్వామి, డి.కిరణ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త హత్యకు రూ.20 లక్షలు ఆఫర్ చేసిన సోనమ్..!



**టీ మీడియా, జూన్ 10ఢిల్లీ:** రాజా రఘువంశీ హత్య కేసులో పోలీసులు విచారిస్తున్నా కొద్దీ నిందితులు పలు కొత్త విషయాలు వెల్లడిస్తున్నారు. తన భర్తను హత్య చేస్తే రూ.4 లక్షలు ఇస్తానని సోనమ్ ముందుగా తమకు ఆఫర్ చేసిందని, హత్య అనంతరం మృతదేహాన్ని లోయలో పడేయడానికి నిరాకరించడంతో ఆఫర్‌ను ఏకంగా రూ.20 లక్షలకు పెంచిందని నిందితులు తెలిపినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ఆ తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో పడేయడంలో సోనమ్ కూడా తమకు సహకరించిందని నిందితులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ఇదిలావుంటే రాజాను హత్య చేసిన నిందితులు ముగ్గురూ అతడికి ముఖ పరిచయం ఉన్నవాళ్లేనని పోలీసుల విచారణలో తేలింది. ఆ పరిచయంతోనే నిందితులు రాజాను పలకరించి, మాటల్లో పెట్టి ఒక్కసారిగా దాడిచేసి ప్రాణం తీసినట్లు వెల్లడైంది.కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

## మాగంటి గోపీనాథ్ ఎన్నికపై వివాదం..

**-విచారణను ముగించిన హైకోర్టు..**



**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్ బ్యూరో:**దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎన్నిక వివాదానికి సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. గోపీనాథ్ ఎన్నిక చెల్లదంటూ గతంలో వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో గోపీనాథ్ తప్పుడు సమాచారం ఇచ్చారంటూ కాంగ్రెస్ నేత అజహరుద్దీన్, నవీన్ యాదవ్ వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్లపై విచారణ జరుగుతున్న తరుణంలోనే గోపీనాథ్ ఇటీవల ఆరోగ్య సమస్యలతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టుకు తెలుపగా.. విచారణను ముగిస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

**కౌశిక్‌రెడ్డి పిటిషన్‌పై..**

తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. క్వారీ వ్యాపారి మనోజ్‌ను రూ.50 లక్షలు ఇవ్వాలని కౌశిక్‌రెడ్డి బెదిరించినట్లు ఆరోపిస్తూ మనోజ్ భార్య ఉమాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదైంది. కేసును సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కౌశిక్‌రెడ్డి తరఫున న్యాయవాది రమణారావు వాదనలు వినిపించారు. రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే కేసు నమోదు చేశారన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్‌పై తీర్పును వాయిదా వేస్తున్నట్లు కోర్టు తెలిపింది.

# వాటా ప్రకారం నిధులు అందాలి

- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**టీ మీడియా, జూన్ 10, వనపర్తి బ్యూరో :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు, వాటాలు ఖచ్చితంగా వారికే అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో చైర్మన్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అదనపు కలెక్టర్లు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని ముఖ్యమైన శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన వాటా దక్కిందా లేదా అనే వివరాలు ఆరా తీసారు. ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలని దానికి సంబంధించిన ఒక సంవత్సరము ప్రణాళిక ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కుల సమావేశము మొక్కుబడిగా కాకుండా గ్రామము చావడిలో లేదా పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులకు, మీడియా వాళ్లకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహించాలని, జిల్లాలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఉండాలని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలు ఆత్మగౌరవం కొరకు భావోద్వేగంతో ఉంటారని పోలీసు అధికారులు వారితో ఫ్రెండ్లీగా ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.
అదేవిధంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీకి సంబంధించిన రెవెన్యూ సమస్యలు చాలా తక్కువగా ఉన్నాయని అందుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను చైర్మన్ అభినందించారు. ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు అన్ని పరిష్కరించి భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సీ ఎస్టీ లకు రావాల్సిన కేటాయింపులు పారదర్శకంగా ఇవ్వాలని సూచించారు. వనపర్తి పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచిస్తానని తెలిపారు. సమావేశం ఎస్సీ కాలనీల్లో కాకుండా గ్రామ చాకడిలో నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, కమిషన్ సభ్యులు కె. నీల దేవి, రాంబాబు నాయక్, కే. లక్ష్మీ నారాయణ, జె. శంకర్, ఆర్. ప్రవీణ్, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సి. ఐ లు, ఎస్సై లు, తహశీల్దార్లు , విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

## బస్‌పాస్ ధరల పెంపునకు నిరసన

**టి మీడియా, జూన్ 10, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్ర ప్రభుత్వం బస్?పాస్? ధరలను పెంచడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత నిరసన వ్యక్తం చేశారు. ఆమె ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యకర్తలు బస్?భవన్?ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్? చేశారు. ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని, ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు జాగృతి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను కంచన్?బాగ్? పోలీస్?స్టేషన్?కు తరలించారు. కాసేపటి తర్వాత కవితను పోలీసులు విడిచిపెట్టారు.పోలీస్? స్టేషన్? నుంచి విడుదలైన తర్వాత ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బస్?పాస్? ధరలు పెంచి సామాన్యులపై తీవ్రమైన భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారని ఆవేదన చెందారు. ఈ ధరల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు సుమారు రూ.300లకు పైగా అదనపు భారం పడే అవకాశం ఉందని వివరించారు. ప్రజలను దోచుకోవడం ప్రభుత్వానికి అలవాటైపోయిందని ఆరోపించారు. అంతేకాకుండా విద్యార్థుల సౌకర్యార్థం అనేక మార్గాలలో తగినన్ని బస్సులు నడపడం లేదని తమ దృష్టికి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు



## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**-అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**టీ మీడియా, జూన్ 10,మల్హర్ రావు(కాటారం) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసు కోవాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కాటారం మండలంలోని గారెపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూసదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. భూ రికార్డులో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సం బంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరిస్తారన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,డిప్యూటీ రామ్మోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై మొదటి వారంలో
# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్



నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. నెక్స్‌వేవ్, బైట్ ఎక్స్‌ఎల్ టెక్ ఎడ్, లీప్? స్టార్ట్?, ఇంటెల్లిపాత్? సంస్థలకు నోటీసులు ఇచ్చామన్నారు.వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చామన్నారు. డీమ్డ్? వర్సిటీలతో ఒప్పందం చేసుకున్నట్లు విద్యాసంస్థలు తెలుపుతున్నాయని అన్నారు. అలాగే ఇంజినీరింగ్? విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీమ్డ్? యూనివర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉందని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్? బాలకిష్టారెడ్డి వెల్లడించారు.జేఈఈ కౌన్సెలింగ్? కాకుండా కౌన్సెలింగ్? చేపట్టలేం : జేఈఈ కౌన్సెలింగ్? కాకుండా రాష్ట్రంలో కౌన్సెలింగ్? చేపట్టలేమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్?కి సమయం ఉండటంతో కళాశాలల గురించి తెలుసుకోవాలన్నారు. మేం చేపట్టిన అన్ని సెట్? పరీక్షలు విజయవంతం అయ్యాయని చెప్పారు. బీ కేటగిరీ సీట్లలపై ఇంకా స్పష్టత రాలేదని, బీ కేటగిరి సీట్ల అంశం ప్రభుత్వం వద్ద ఉందని తెలిపారు. తల్లిదండ్రులు అనవసరంగా బీ కేటగిరీ సీట్ల కోసం డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ కేటగిరీ సీట్ల అంశంపై ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. సిలబస్? మార్పుపై కసరత్తు చేస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్? తెలిపారు.



## అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్

**టీ మీడియా, జూన్ 10,జోగులాంబ గద్వాల :** శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తొలగి, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వానికి శక్తి, సామర్థ్యం కలగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.మంగళవారం ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రం నీలా దేవి, రాంబాబు నాయక్, రెణికుంట్ల ప్రవీణ్‌లతో కలిసి అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. భారతదేశంలోని అత్యంత పవిత్రమైన ఐదవ శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందిన శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమై, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేవిధంగా అనుకూల పరిస్థితులు ఏర్పడాలని, అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు సమర్థంగా చేరేలా ప్రభుత్వం ధృడనిశ్చయంతో ముందుకెళ్లాలని తల్లిని ప్రార్థించినట్లు ఛైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు, డిఎస్పీ మొగలయ్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఈవో పురేందర్, అలంపూర్ తహసీల్దార్ మంజుల, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.